క్లుప్తంగా

విద్యార్థినుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



విద్యార్థినికి హెచ్‌బీ పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది

విజయనగరం ఫోర్ట్: విద్యార్థినుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆర్‌కేఎస్‌కే కౌన్సిలర్ అంబళ్ల కొండమ్మ అన్నారు. గురువారం స్థానిక బీపీఎం స్కూల్‌లో విద్యార్థినులకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రక్తహీనత ఉన్నవారు ఐరన్ మాత్రలు వాడాలని సూచించారు. విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టికాహారం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌కే రజని, తదితరులు పాల్గొన్నారు.

జూట్‌మిల్లు శ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శిగా అప్పారావు



మాట్లాడుతున్న మిల్లు శ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి అప్పారావు

నెల్లిమర్ల: నెల్లిమర్ల జూట్‌మిల్లు శ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బేతా అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మిల్లు ప్రధాన గేటు వద్ద సమావేశం నిర్వహించారు. ఇంతకుముందు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన మద్దిల వెంకటరమణ పదవీవిరమణ చేయగా.. ఆ పదవిలో అప్పారావును జూలై నెలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు చిక్కాల వెంకటగోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, రెడ్డి సన్యాసినాయుడు, దవళ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు



కుళాయిల ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కనకసింహాచలం

డెంకాడ: గ్రామంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తోందని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు రొంగలి కనకసింహాచలం అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో కుళాయిల ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పతివాడ గౌరి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


అభినందనలు



జ్ఞాపికలతో విజేతలు, కళాశాల ప్రిన్సిపాల్ సాంబశివరావు

విజయనగరం అర్బన్: 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని మహారాజా అటానమస్ కళాశాల యాజమాన్యం గురువారం ఘనంగా అభినందించింది. కె. వాణిశ్రీ పాపారావు (వ్యాసరచన).. ఆర్.ప్రసాద్, వై.నరేంద్రకుమార్ (వక్తృత్వ).. హర్షిత, భువనేశ్వరి (పెయింటింగ్)లను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ పీఓ జి.చంద్రశేఖర్, ఎం.శ్రీకాంత్, శర్మ, చిన్నంనాయుడు, సన్యాసిరావు పాల్గొన్నారు.

దుప్పాడలో 'గడప గడపకు..'



దుప్పాడలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గ్రామంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, సర్పంచ్ కె.లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కెల్ల కృష్ణవేణి, వైస్ సర్పంచ్ బద్రి భాస్కరరావు, పార్టీ నాయకులు కరుమజ్జి రాములప్పుడు, పరశురాం, మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అవినీతి, లంచగొండితనంలేని పారదర్శక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ నువ్వే రావాలి జగనన్నా..

రాష్ట్ర ప్రజలు ఎంతోమంది పాలకులను చూశారు. పథకాల చాటున జరిగిన అవినీతిని సైతం గమనించారు. పాలకుల కుటుంబ సభ్యులు, అనుచరులు సాగించిన దందా మధ్య ఏళ్ల తరబడి నలిగిపోయారు.. జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించడానికి కూడా భయపడుతూ కాలం వెళ్లదీశారు.. అటువంటి పరిస్థితుల్లో నేనున్నానంటూ జగనన్న వచ్చాడు.. తాను అధికారంలోకి వస్తే ఏమి చేస్తానో చెప్పి, అనుకున్నట్లుగానే సంక్షేమ పాలన తీసుకువచ్చాడు.. సచివాలయ వ్యవస్థతో గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధించాడు.. అందుకే రాష్ట్ర ప్రజలు మరోసారి జగనన్న పాలన కోరుకుంటున్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించడానికి వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం వాడవాడలా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు.

– విజయనగరం/నెల్లిమర్ల నెట్‌వర్క్



పూసపాటిరేగ: గోవిందపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరావు, జనార్దనరావు, తదితరులు



భోగాపురం: ముక్కాం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, తదితరులు



డెంకాడ: గొలగాం సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ తమ్మునాయుడు, తదితరులు



విజయగనరం రూరల్: బియ్యాలపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

జగనన్నతోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల: విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర రంగాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని గుషిణిలో నూతనంగా నిర్మించిన వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని, అలుగోలు గ్రామం వరకు నిర్మించిన బీటీ రోడ్డును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అలాగే అన్నివర్గాల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల శాఖ అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు చనమల్ల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

ప్రగతిపథంలో పొదుపు సంఘాలు

- డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి

విజయనగరం అర్బన్: గ్రామ స్థాయి నుంచి మండలాల వరకు పొదుపు సంఘాల వ్యవస్థ ప్రగతిపథంలో నడవాలని డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణ చక్రవర్తి అన్నారు. విజయనగరం ఏరియా పరిధిలోని భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాలకు చెందిన డీఆర్‌డీఏ క్షేత్రస్థాయి సిబ్బందికి గురువారం స్థానిక టీటీడీసీ కార్యాలయంలో శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రగతి తక్కువగా ఉన్న మండలాల్లో సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. పొదుపు సంఘాల గ్రేడింగ్, రికవరీలు, పీఎం ఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ, ఉన్నతి, ఎఫ్‌పీఓ, స్త్రీనిధి, అన్ని కంపొంట్స్‌పై మండలాల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో ఏపీడీ కె.సావిత్రి, ఏసీ ఎస్.రాజుకుమార్, మూడు మండలాల ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కల్యాణ్ చక్రవర్తి

నేడు ర్యాలీ

విజయనగరం ఫోర్ట్: ప్రపంచ హెచ్ఐవీ నివారణ దినం సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి డీఎంహెచ్ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కె. రాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్యారోగ్య కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రాక్ గార్డెన్ అభివృద్ధికి చర్యలు

- డిప్యూటి స్పీకర్ కోలగట్ల



రాక్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న రాక్ గార్డెన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ మేరకు రాక్ గార్డెన్‌ను ఆయన గురువారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాల ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అల్లు చాణిక్య, బొంగ భానుమూర్తి మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలోని బొటానికల్ గార్డెన్‌గా రాక్ గార్డెన్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలతో వ్యాయామశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గదుల సత్యలత, రేగాన రూపాదేవి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..

నెల్లిమర్ల:

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ జేఏసీ చైర్మన్ గొలగాన రమేష్‌యాదవ్ కోరారు. పద్మశాలీ సంక్షేమ సంఘ నగరపంచాయతీ అధ్యక్షుడు గిడుతూరి రాము నివాసంలో బీసీ సంఘ ప్రతినిధుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కులాల అభివృద్ధికి ప్రధాని మోదీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రూ. లక్ష నుంచి ఐదు లక్షల రూపాయల వరకు ఐదుశాతం వడ్డీపై హామీలేని రుణాలు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డి. నందనరావు, ఎం. గణపతి, ఎస్. అప్పారావు, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

నవయుగ వైతాళికుడు గురజాడ

విజయనగరం పూల్‌బాగ్: దేశమంటే మట్టికాదు.. దేశమంటే మనుషులోయ్ అని గర్జించిన గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడని ఐద్వా జిల్లా కార్యదర్శి పి. రమణమ్మ అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతి కార్యక్రమాలు పట్టణంలోని పలుచోట్ల గురువారం నిర్వహించారు. కార్యక్రమాల్లో సంఘ నాయకులు ఎ. జగన్‌మోహనరావు, వి. లక్ష్మి, కుమారి, లక్ష్మమ్మ, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

అసమానతలపై రచనలు..

డెంకాడ: సమాజంలో ఉన్న అసమానతలు, అకృత్యాలపై తన రచనల ద్వారా వెలుగెత్తిన మహాకవి గురజాడ అప్పారావు అని డెంకాడ శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ వై.మహేష్ అన్నారు. గురజాడ వర్ధంతి సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురజాడ చిత్రపటానికి లైబ్రేరియన్ మహేష్, పాఠకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎంఆర్ ప్రభుత్వ సంస్కృత కళాశాలలో..

విజయనగరం అర్బన్: పట్టణంలోని మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు మాట్లాడుతూ, గురజాడ రాసిన వివిధ కథలను విద్యార్థులు చదివి వాటి ద్వారా సమాజ స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థి కోట ధనంజయ్ రాసిన చలాకీ పల్లె పిల్ల అనే కథను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దననాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుభ, మహారాజా ప్రభుత్వ సంస్కృతకళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.గౌరీశ్వరరావు, తెలుగు అధ్యాపకురాలు ఎం.రమాగీతాదేవి, తదితరులు పాల్గొన్నారు.




విజయనగరం పూల్‌బాగ్: ముచ్చెరువు గట్టు వద్ద గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహిళలు


కార్పొరేషన్ అంచనా బడ్జెట్ ఆమోదం..

- 2024-25 బడ్జెట్ అంచనా రూ.158.75 కోట్లు
- విజయనగరం కార్పొరేషన్ బడ్జెట్‌పై స్టాండింగ్ కౌన్సిల్ చర్చ

విజయనగరం: విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించింది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కౌన్సిల్ సభ్యుల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా పయనింపజేసేందుకు కృషి చేస్తున్నామని నగర మేయర్ వి. విజయలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కార్పొరేషన్ కార్యాలయ సమావేశం మందిరం 158.75 కోట్ల రూపాయలతో బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను నగరాభివృద్ధికి శతశాతం ఖర్చుచేసే విధంగా ప్రయత్నిస్తామని ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్ అన్నారు. ముందుగా బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలపై చర్చించారు. రూ.81 కోట్లను నగరాభివృద్ధికి కేటాయించారు. రూ.12 కోట్లతో రోడ్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు, రూ.కోటితో సచివాలయ భవన నిర్మాణానికి, రూ.2 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, రూ.కోటీ 50 లక్షలతో పట్టణ సుందరీకరణకు, రూ.6 కోట్లతో మురుగు కాలువలు, కల్వర్టుల నిర్మాణానికి.. రూ .కోటీ 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్, జంక్షన్ లైటింగ్.. రూ.కోటీ 50 లక్షలతో వివిధ పార్కులలో క్రీడా సామాగ్రి అమర్చేందుకు.. రూ.80 లక్షలతో సామాజిక మరుగుదొడ్ల ఏర్పాటు.. రూ .రెండు కోట్ల 50 లక్షల నిధులతో నీటి సరఫరా కోసం పైప్‌లైన్ల ఏర్పాటు.. రూ .రెండు కోట్ల అమృత నిధులతో వివిధ అభివృద్ధి పనులు.. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించిన పనులకు రూ.6 కోట్లు.. రూ.కోటితో సామాజిక భవనాల నిర్మాణం.. రూ.75 లక్షలతో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ పనులు.. రూ.కోటితో బోర్‌వెల్స్ నిర్మాణం.. రూ. కోటీ 50 లక్షలను చెరువుల అభివృద్ధికి కేటాయించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలు, సలహాలతో నగరాభివృద్ధికి అందరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, మాట్లాడుతూ, కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, బోనాల ధనలక్ష్మి, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేషన్ మేయర్ వి. విజయలక్ష్మి



హాజరైన అధికారులు

పేదల పక్షపాతి సీఎం జగన్

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం రూరల్: పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిజమైన పేదల పక్షపాతి అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అసైన్డ్ ల్యాండ్స్, ఫ్రీ హోల్డ్ రైట్స్‌లో భాగంగా పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. 20 ఏళ్లుగా పేదలు అనుభవిస్తున్న డి పట్టా భూములపై వారికి హక్కు కల్పిస్తూ, పట్టాలు మంజూరు చేయడం గొప్ప విషయమని చెప్పారు. పేదల సంక్షేమం, పేదలకు ధైర్యాన్ని ఇచ్చే ఎన్నో అద్భుత కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్నారన్నారు. ఆర్డీఓ సూర్యకళ మాట్లాడుతూ, 20 ఏళ్లుగా డి పట్టా భూములను సాగు చేస్తున్న రైతులకు అదే భూమిపై అన్ని హక్కులు కల్పిస్తూ పట్టాలు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 95 మంది రైతులకు 90 ఎకరాల భూమిని అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి పట్టా అందిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు

- ఐసీడీఎస్ పీడీ శాంతికుమారి

విజయనగరం రూరల్: నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ శాంతికుమారి తెలిపారు. మౌలిక వసతుల కల్పనపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లుల కమిటీ సభ్యులకు గురువారం నుంచి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా ఫేజ్– 2లో అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీరు, ఆర్‌ఓ ప్లాంట్, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సదుపాయం, పెయింటింగ్, భవనాలకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డీఈఓ లింగేశ్వరరావు, సర్వశిక్ష అభియాన్ అధికారి గోపీచంద్, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, సీడీపీఓ ప్రసన్న, ఎంఈఓ సత్యవతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడీ శాంతికుమారి

మంత్రి బొత్స త్వరగా కోలుకోవాలి..

- పైడితల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

విజయనగరం టౌన్: విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన అభిమానులు గురువారం స్థానిక పైడితల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పతివాడ వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా పైడితల్లి అమ్మవారికి కుంకుమార్చనలు చేపట్టారు. అనంతరం వందలాది మంది అభిమానులతో కలిసి ఆలయం బయట 1001 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా పతివాడ మాట్లాడుతూ, ధీర ఫౌండేషన్ ద్వారా బొత్స కుటుంబం ఎందరికో సేవలందిస్తోందన్నారు. అటువంటి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ మీసాల రమాదేవి, పెద్దింటి అప్పారావు, పిలకా శ్రీను, రాజేష్, బలివాడ కాశీ, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



పైడితల్లి ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న మంత్రి బొత్స అభిమానులు

కాలానుగుణంగా మార్పులు

- మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు

డెంకాడ: కాలానుగుణంగా ఇంజినీరింగ్ విద్యలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటిని అందుకుని పోటీ ప్రపంచానికి అనుగుణంగా ముందుకు సాగిల్సిన అవసరం ఉందని మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోకగజపతిరాజు అన్నారు. చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గతేడాది ప్రారంభించిన కొత్త కోర్సులకు సంబంధించిన డేటా ఇంజినీరింగ్ కొత్త అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ బ్లాక్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కొత్త కోర్సులు ప్రారంభించిన అనతికాలంలోనే కొత్త డిపార్ట్‌మెంట్ భవనం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కొత్త డేటా ఇంజినీరింగ్‌లో ఉన్న డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, లాట్, సైబర్ సెక్యూరిటీతో బ్లాక్‌చైన్ కోర్సులతో విదేశాల్లో కూడా మెరుగైన అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కేవీఎల్ రాజు, డైరెక్టర్ పి.సీతారామరాజు, ప్రిన్సిపాల్ ఆర్.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వైఎంసీ శేఖర్, పి.సుధీర్, డీన్స్, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డిపార్ట్‌మెంట్ బ్లాక్ వద్ద మాన్సాస్ చైర్మన్ అశోక్‌గజపతిరాజు, తదితరులు

ప్రైవేట్ వాహనాలు అరికట్టడంలో విఫలం

- ఎన్ఎంయూ నాయకుల

విజయనగరం అర్బన్: ఆర్టీసీ ఆదాయానికి గండికొడుతున్న ప్రైవేట్ వాహనాల రాకపోకలను నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆర్టీసీ ఎన్ఎంయూఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసరాజు ఆరోపించారు. సంఘ జోనల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ ఎం.డి ఇచ్చిన సర్క్యులర్‌ను జోన్ ఈడీ పాటించడం లేదన్నారు. సంస్థ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. కాంప్లెక్స్‌కు కనీసం రెండు కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి ప్రైవేటవాహనాలు నిలపరాదనే నిబంధనలున్నా... విజయనగరంలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జోనల్ కమిటీ ప్రతినిధులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జోనల్ సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా అధ్యక్షుడు పీజీ రాఫెల్, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి వై.అప్పయ్య, ఎంఎస్ రాజు, 18 డిపోల కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ ఎన్ఎంయూఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు

సీపీ ఆక్వా కార్మికుల నిరసన

పూసపాటిరేగ: మండలంలోని గైతులు చోడవరం సీపీ ఆక్వా పరిశ్రమ వద్ద గురువారం ఉదయం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కొంతకాలంగా పరిశ్రమ లాక్‌డౌన్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే గురువారం ఉదయిం క్యాంటిన్‌లో పనిచేసే కొంతమంది కార్మికులను పరిశ్రమ యాజమాన్యం విధులకు అనుమతించడంతో సమాచారం అందుకున్న మిగతా కార్మికులు గేటు వద్దకు చేరుకొని ఆందోళన చేశారు. విధుల్లోకి వెళ్లిన కార్మికులను వెనక్కి పంపించాలని కార్మిక సంఘ నాయకుడు నల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళనకు దిగారు. కొంతమంది కార్మికులను విధుల్లోకి తీసుకుని.. మిగతా కార్మికులను తొలిగించడానికి యాజమాన్యం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకోవడంతో విషయం తెలుసుకున్న భోగాపురం సీఐ విజయ్‌కుమార్, పూసపాటిరేగ, భోగాపురం ఎస్సైలు బాలకృష్ణ, కృష్ణమూర్తి పరిశ్రమ గేటు వద్దకు చేరుకొని కార్మిక సంఘ నాయికులతో మాట్లాడారు. విధుల్లోకి వెళ్లే కార్మికులను అడ్డగించడం నేరమని.. అలా అడ్డుకుంటే కేసు నమోదు చేస్తామని కార్మిక సంఘ నాయకులకు స్పష్టం చేశారు. డిసెంబర్ 4వ తేదీన కార్మికశాఖ అధికారులతో చర్చలు ఉన్నందున అంతవరకు సంయమనం పాటించాలని పోలీసులు కార్మికులను కోరారు. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పరిశ్రమ గేటు వద్ద నుంచి కార్మికులు వెనదిరిగారు.